క్లుప్తంగా

విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్హర్: వరద ఉధృతి కారణంగా మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, గాదెంపల్లి, దుబ్బపేట, శాత్రాజీపల్లి, దబ్బగట్టు, తాడిచర్ల గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపి వేసినట్లు విద్యుత్ శాఖ ఏఈ సంపత్‌యాదవ్ గురువారం ఒక ప్రకనటలో తెలిపారు. మల్లారం గ్రామంలో కొయ్యూరు నుంచి తాడిచర్ల వరకు వచ్చే 33కేవీ లైన్ మానేరులో మునిగి పోయిందని తెలిపారు. దీంతో గ్రామల్లో విద్యుత్‌కు అంతరాయం కలిగిందని, వినియోగదారులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

భోజనాలు ఏర్పాటు

భూపాలపల్లి రూరల్: హైదరాబాద్ నుంచి బస్సుల్లో వచ్చి భారీ వర్షాల నేపథ్యంలో గురువారం మోరాంచపల్లి వద్ద ఇరుకున్న ప్రయాణికులకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అండగా నిలిచారు. తక్షణ సాయం అందించాలని ఆదివారంపేటకు చెందిన బుర్రి రాజేష్ శ్రీధర్ బాబును కోరారు. స్పందించిన ఆయన సుమారు 40 మంది ప్రయాణికులకు భోజనలు ఏర్పాటు చేపించారు. దీంతో ప్రయాణికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సురక్షిత ప్రాంతానికి పశువులు



కాళేశ్వరం: కాళేశ్వరం పంచాయతీ పరిధి పూసుక్కపల్లిని వరద నీరు చుట్టుముట్టడంతో గ్రామాన్ని గురువారం అధికారులు ఖాళీ చేయించారు. దీంతో గ్రామస్తులతో పాటు వారి పశువులు, దుక్కిటెద్దులను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతో గ్రామస్తులు కాళేశ్వరం పునరవాసం కేంద్రానికి తరలిపోగా, పశువులను తమ బంధువులు, స్నేహితుల వద్దకు తరలించారు.

అప్రమత్తంగా ఉండాలి

మల్హర్: గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వడ్లకొండ నరేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలను వాటికి కరెంట్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందన్నారు. గృహిణులు ఇనుప వైర్లపై బట్టల ఆరవేయవద్దని సూచించారు. ఇంటిపై కప్పుగా ఉండే ఇనుప రేకులను తాకవద్దన్నారు. శిథిలావస్థలో, మట్టి గోడలతో ఉన్న ఇళ్లలో నివాసం ఉన్న వారు సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లాలని సూచించారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద, బోర్ల వద్ద కరెంట్ ఆన్ చేసే ముందు తడిసిన స్టార్టర్‌బ్యాక్స్‌లను, ఫ్యూజ్‌బాక్స్‌లను చేతులతో ముట్టుకోవద్దని కోరారు. వరద నీటికి చెరువులు, కుటుంబలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిన్న పిల్లలు, యువకులు ఈత సరద, చేపట వేటకు వెల్లవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ టోల్‌ఫ్రీ నంబర్ 100కి ఫోన్ చేయాలన్నారు.

ఏళ్ల తరబడి పరిస్థితి ఇంతేనా?



కాటారం: ప్రతీ ఏడాది మానేరు, గోదావరి వరదలు తమ పంట పొలాలను నిండా ముంచడం.. ఊర్లోకి నీళ్ల వస్తే బిక్కు బిక్కు మంటూ ఊరిని వదిలి పోవడం తమ పరిస్థితి ఇక మారదా అని లక్ష్మీపూర్ గ్రామస్తులు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగా మానేరు, గోదావరిలో వరద నీటి ఉధృతి పెరిగింది. ఎల్ఎండీ గేట్లు ఎత్తడంతో నీటి ఉధృతి మరింత పెరిగి గ్రామానికి ముంపు వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో తహసీల్దార్ జివాకర్‌రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీడీఓ శంకర్‌నాయక్ లక్ష్మీపూర్ గ్రామంలో గురువారం పర్యటించారు. పునరావాస కేంద్రాలకు తరలివెళ్లడానికి సిద్ధంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. ప్రతి ఏడాది వర్షాలు, వరదలు వచ్చినప్పుడు రావడం ఇలా పునరావాస కేంద్రాలకు తరలించడమేనా.. తమ సంక్షేమం కోసం శాశ్వత పరిష్కారం చూపేది లేదా అని గ్రామస్తులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గత ఏడాది సౌకర్యాలు లేని పునరావాస కేంద్రాలకు తరలించారని, అక్కడ కనీసం భోజనం పెట్టేవారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు మునిగి తీవ్రంగా నష్టపోయిన తమకు పరిహారం అందించి ఆదుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇస్తేనే తాము ఇక్కడి నుంచి కదలుతామని గ్రామస్తులు తేల్చిచెప్పారు. దీంతో అధికారులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

గణపురం: ఉగ్రరూపం దాల్చిన మోరంచ వాగు



చిట్యాల: ఉధృతంగా ప్రవహిస్తున్న నవాబుపేట చలివాగు



చిట్యాల: జడల్‌పేటలో మత్తడి పోస్తున్న ఊర చెరువు



గ్రామాలు అస్తవ్యస్తం

జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి గురువారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లి రహదారులు జలమయమయ్యాయి. గ్రామాల్లోని చెరువులు కుంటలు నిండడంతో మత్తళ్లు పరవల్లు తొక్కుతున్నాయి. పెరిగిన వరదలతో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించింది.

\- సాక్షి నెట్‌వర్క్



కాటారం మండలం గుండ్రాత్‌పల్లిలో నీట మునిగిన పంట పొలాలు



రావులపల్లి గ్రామంలో ఇళ్లలోకి చేరిన వరద నీరు



భూపాలపల్లి అర్బన్: వరద నీట మునిగి తేరుకుంటున్న మోరంచపల్లి గ్రామం



రేగొండలో వరద ఉధృతికి ధ్వంసమైన బొప్పాయి తోట



గోరికొత్తపల్లి మండంలోని చిన్నకోడెపాక చెరువు తెగడంతో వరద ఉధృతి



చిన్నతూండ్ల గ్రామంలోని ఇళ్లకు చేరిన వరద నీరు



మహాముత్తారం: జలమయమైన బోర్లగూడెం వెళ్లే ప్రదాన రహదారి



టేకుమట్ల: ఉధృతంగా ప్రవహిస్తున్న చలివాగు



కాళేశ్వరం: నల్లవాగు సమీపంలోని బండలవాగు ఉధృతి



మల్లారం ఆరెవాగు వంతెన మీదుగా ప్రవహిస్తున్న వరద నీరు



టేకుమట్ల చెరువుకు ఆనుకుని ప్రవహిస్తున్న చలివాగు



రామకిష్టాపూర్(వి)లో సహాయక చర్యలో ఎస్సై చల్ల రాజు



మొగుళ్లపల్లి: పొంగిపొర్లున్న చలివాగు



మల్హర్: లారీ టైర్ల సాయంతో ఒడ్డుకు వెళ్తున్న గ్రామస్తులు



మహాముత్తారం: ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దవాగు



మొగుళ్లపల్లి: పొంగిపొర్లుతున్న పెద్దవాగు



ఉరకలేస్తున్న అడవి సోమన్‌పల్లి మానేరు



పలిమెల: ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



మల్హర్: గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



ఉధృతంగా ప్రవహిస్తున్న తాడిచర్ల మానేరు



మల్హర్: ర్యాపులతో ఇద్దరిని రక్షించిన ఎస్సై నరేష్, సిబ్బంది



అన్నాస్‌పల్లిలో తెగిన రోడ్డు



భూపాలపల్లి అర్బన్: వరద ఉధృతితో తెగిపోయిన భూపాలపల్లి-పరకాల జాతీయ రహదారి



గణపురం: ధర్మరావుపేట చెరువు కట్ట తెగడంతో రోడ్డు పైకి వచ్చిన నీరు



మోరంచపల్లికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



భూపాలపల్లి అర్బన్: అన్నం ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, మందులను పడవలో తరలిస్తున్న అధికారులు



భూపాలపల్లి అర్బన్: సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది



భూపాలపల్లి అర్బన్: పునరావాస కేంద్రంలో పండ్లు, అన్నం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది అధికారులు



పలిమెల: గ్రామాల్లో పర్యటిస్తున్న అధికారులు

పునరావాస కేంద్రానికి తరలింపు

మల్హర్: మండలంలోని మల్లారం రావులపల్లి, చిన్నతూండ్ల, దబ్బగట్టు, దుబ్బపేట గ్రామాల్లోని వరదలో చిక్కుకున్న కుటుంబాలను తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలసి గురువారం పునరావాస కేంద్రానికి తరలించినట్లు ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు తెలిపారు. మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి తరలించి, అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రకాష్‌రావు, సర్పంచ్ మమత నర్సయ్య, రాజు ఉన్నారు.

కాళేశ్వరం: కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగడంతో పూస్కుపల్లి గ్రామానికి వరద నీరు చుట్టేసింది. దీంతో గతేడాది అనుభవాలను తిరిగి పునరావృతం కాకుండా గురవారం ముందస్తుగా రెవెన్యూ, పోలీసులు కాళేశ్వరం దేవస్థానంలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పూస్కుపల్లికి చెందిన సుమారు 90మంది వరకు ఆశ్రయం పొందుతున్నారు. ఈఓ మహేష్ ఆదేశాలతో బోజన వసతి ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సై లక్ష్మణ్‌రావు, ధర్మకర్తలు సమ్మయ్య, రాంరెడ్డి భోజనాలు ఏర్పాట్లు చేశారు. వరద మరింత పెరిగితే పునరావాస కేంద్రంలోనే పూస్కుపల్లి గ్రామస్తులు ఆశ్రయం పొందాల్సి ఉంది.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీపీ మల్హర్‌రావు



కాళేశ్వరం: భోజనం వడ్డిస్తున్న ఎస్సై, ధర్మకర్తలు